రైతులకు భీమా కల్పించలేని వ్యవసాయ కమిషనర్‌ను విధుల నుండి తొలగించాలి

భూపలపట్నం రైతు గుఱ్ఱం దేవేందర్ కుటుంబానికి ఎక్స్ గ్రేసియా చెల్లించాలి

బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి, మార్చి 01 (వాయిస్ టుడే): ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన రైతు గుఱ్ఱం దేవేందర్ రెడ్డికి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.చొప్పదండి మండలం అర్నకొండ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతు గుర్రం దేవేందర్ రెడ్డికి 2022 లోనే పట్టాదారు పాస్ బుక్ జారీ అయినప్పటికీ రైతు బీమా పథకంలో అతని పేరు నమోదు కాలేదని,ఇన్నేళ్లుగా అతని పేరు బీమా పథకంలో నమోదు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు.బీమా లేని కారణంగా మృతుడు దేవేందర్ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు.ఆపదలో రైతు కుటుంబాలను ఆదుకునేందుకు ఉద్దేశించిన రైతు భీమాపథకం పరిహారం అందక నేడు అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు. రైతు బీమా నమోదు చేయించని సంబంధిత అధికారుల, ప్రభుత్వ వైఫల్యానికి భాధ్యత వహించి స్థానిక చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం రైతు కుటుంబానికి ఐదులక్షల ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగి రైతు బీమాలో నమోదు చేయించబడని రైతుల సంఖ్య ఏడున్నర లక్షలుగా ఉందని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయన్నారు. తెలంగాణ పల్లెల్లో ప్రతి గ్రామంలో సుమారు 50 నుంచి 100 మంది రైతులు రైతు బీమా పథకంలో నమోదు చేయబడలేదన్నారు. ఇలాంటి రైతులకు బీమా లేని కారణంగా ఆకస్మాత్తుగా వారు ఏదైనా ప్రమాదంలో చిక్కుకుంటే వాళ్ల కుటుంబాలకు దిక్కెవరని ఆయన ప్రశ్నించారు.బడ్జెట్లో రైతు బీమా డబ్బులు కేటాయించామని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో అర్హత ఉన్న రైతులను కూడా నమోదు చేయడంలో అశ్రద్ధ, నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఏడున్నర లక్షల మంది రైతులను బీమా పథకంలో నమోదు చేయించకుండా వ్యవసాయ శాఖ రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,దీనికి బాధ్యత వహిస్తూ తెలంగాణ వ్యవసాయ కమిషనర్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ పనితీరు పట్ల అశ్రద్ధను చూపుతున్న ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు తొట్ల తిరుపతి, గుడిపాక సురేష్,ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య , భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగొని కిట్టు గౌడ్ ,సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి,మొగిలి సారయ్య, ఉకంటి నరసింహారెడ్డి,దామెర మధుసూదన్ రెడ్డి ,వెంకటేష్ అఖిల్ గాండ్ల వేణు గోపాల్, గోపు వెంకట్ రెడ్డి,శంకర్, దూస చిరంజీవి,టంగు ఆంజనేయులు పాల్గొన్నారు.

అక్షర చిట్ ఫండ్ ఆస్తులు జప్తు... ఏజెంట్ ఆత్మహత్య!

కరీంనగర్,మార్చి 01 (వాయిస్ టుడే):తెలంగాణ జిల్లాల్లో అక్షర చిట్ ఫండ్ నిర్వాకం వల్ల ప్రభుత్వం ఆస్తులు జప్తు చేయడం వల్ల, ఆ చిట్ పండ్ లో డబ్బులు కట్టించిన చిన్న చిన్న ఏజెంట్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో కరీంనగర్ పట్టణంలోని మల్కపూర్ గ్రామానికి చెందిన చింతల రాజయ్య అనే ఎజెంట్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.మృతుడి భార్య లావణ్య తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లాలో అక్షర చిట్ ఫండ్స్ చింతల రాజయ్య తనకు తెలిసిన కొంత మందితో చిట్టీలు వేయించాడు. ఇటీవల అక్షర చిట్ ఫండ్ ఆస్తులు జప్తు చేయడంతో బాధితులు రాజయ్యను పదేపదే చిట్టీ డబ్బులు అడగడంతో మనోవేదనకు గురై ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు అని తెలిపారు. బోర్డు సభ్యులు చేసిన మోసాలకు ఏజెంట్లుగా చేరిన అమాయకులు బలవుతున్నారని మృతుడి భార్య రోదిస్తూ .ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

పట్టపద్రుల ఎమ్మెల్సీలో నరేందర్ రెడ్డి 30 వేల మెజార్టీ విజయ యాత్రకు పట్టభద్రులు సిద్ధంకండి

కాంగ్రెస్ నాయకులు పచ్చునూరి కరుణాకర్

భీమదేవరపల్లి, మార్చి 01,(వాయిస్ టుడే): భీమదేవరపల్లి మండల కేంద్రంలో శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చునూరి కరుణాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఏ రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ సూచించిన కరీంనగర్ ఎమ్మెల్సీ పట్టపద్రుల పోటీల్లో భారీ మెజార్టీతో దాదాపు 20 వేల నుండి 30 వేల వరకు ఊటుకూరి నరేందర్ రెడ్డి విజయకేతనం ఎగురవేస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కరుణాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 14 నెలలు అధికారంలోకి వచ్చినప్పటినుండి 56 వేల ఉద్యోగాలు అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉండి వారి యొక్క వివరాలు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంది గత ప్రభుత్వం బి ఆర్ఎస్ 10 సంవత్సరాల అధికారంలో ఉండి నిరుద్యోగులకు ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేశారని అనేక సంక్షేమ పథకాలు ప్రజల పేరు చెప్పుకొని మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు కుటుంబం ఇష్ట రాజ్యాంగ కొన్ని లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారు ధరణి పేరు చెప్పుకొని అనేక రకాల భూమా లాక్కున్నారు భూములు ధరణి తోని ప్రజలను ఇబ్బందులకు గురి చేశారు బిసి బంద్, దళిత బందు ప్రభుత్వ శాఖ ల లో పనిచేస్తున్న ఉద్యోగాస్తులను ఇబ్బందులకు గురి చేశారు అనేక ప్రజలను ఇబ్బందులకు గురి చేసేదాన్న రాష్ట్రంలో పట్టపద్రులు ఎమ్మెల్సీ ఓటర్లలో గమనించి ఓటు వేచారని కాంగ్రెస్ వాటిని గెలిపిస్తే అనేక సంక్షేమ శాఖలు ముందుకు తీసుకు వెళ్ళడానికి సిద్ధంగా ఉంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక ప్రకటన మాట్లాడుతూ అన్నారు.

వైకల్య గుర్తింపు కోసం యూ డి ఐ డి పోర్టల్ రిజిస్ట్రేషన్

సీఈఓ దివ్య దేవరాజన్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి1: ప్రత్యేక వైకల్య గుర్తింపు (సదరం)కార్డు కొరకు యుడిఐడి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సేర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తెలిపారు. శనివారం సదరం క్యాంపులు, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లు, డిఆర్డిఓ, డిడబ్ల్యుఓ, డిసిహెచ్ఎస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ లతో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ. సదరం ధ్రువీకరణ పత్రాల కోసం యుడిఐడి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ, విఎల్ఇ కేంద్రాలను ఆశ్రయించేవారని, ఇప్పుడు వీటితోపాటు యుడిఐడి పోర్టల్ , స్వంత మొబైల్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ స్లాట్లు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. క్యాంపుల వివరాలు కూడా సందేశం (మెసేజ్) ద్వారా తెలియజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియను మార్చి, 2025 మాసం నుండి అమల్లోకి తీసుకురావడం జరిగిందని, 21 రకాల వైకల్యం కలిగిన వారు యుడిఐడి (యూనిక్ డిజాబ్లిటీ ఐడి) కార్డును పొందవచ్చని ఆమె తెలిపారు. సదరం కార్డును కూడా పోస్టల్ ద్వారా అభ్యర్థులకు చేరవేయడం జరుగుతుందని ఆమె అన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్నవారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, వారికి ప్రస్తుతం ప్రభుత్వపరంగా అందుతున్న పథకాలు వర్తిస్తాయని ఆమె పేర్కొన్నారు. దివ్యాంగులు ఎలాంటి అపోహలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో సదరం క్యాంపులను నిర్వహించేందుకు 38 మెడికల్ బోర్డులను గుర్తించడం జరిగిందని ఆమె తెలిపారు. సదరం క్యాంప్ నిర్వహించే సందర్భాల్లో దివ్యాంగులకు అసౌకర్యం కలుగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు నిమిత్తం రిజిస్ట్రేషన్ చేసుకునే విధానంపై మీసేవ నిర్వాహకులకు శిక్షణను ఇవ్వాలని సేర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ అధికారులకు సూచించారు. పీఎం కుసుం ప్రాజెక్ట్ కింద గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకునేందుకు గ్రామీణ మహిళా సంఘాలను ప్రోత్సహించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారి నుండి దరఖాస్తు స్వీకరించి స్థలాలను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్ ఎం ఓ రమేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మార్చ్ 1 : (జడ్చర్ల)నవాబుపేట్ మండల పరిధిలోని కారూర్ గ్రామానికి చెందిన బండారి శేఖర్(40)అనే వ్యక్తి అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని కారూర్ గ్రామానికి చెందిన బండారి శేఖర్ అనే వ్యక్తికి గత 13సంవత్సరాల క్రితం మక్తపల్లి గ్రామానికి చెందిన చంద్రకళతో వివాహం జరిగింది.గత సం.2024 డిసెంబర్5వ,తేదీన భార్య భర్తల మధ్య మనస్పర్ధల కారణంగా భార్య చంద్రకళ పుట్టినిల్లు మక్తపల్లి గ్రామానికి వెళ్ళింది.అందుకు శేఖర్ మానసికంగా బాధపడుతూ గత నెల24వ,తేదీన శేఖర్ తన భార్యను చంద్రకళను తీసుకొస్తానని ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమయ్యాడు,శేఖర్ ఆచూకీ మేరకు తల్లి యాదమ్మ ఇచ్చిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసుకుని ,దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

మిర్యాలగూడలో ప్రముఖ డాక్టర్ అంజిరెడ్డి రివర్ ఆసుపత్రి సేవలు ప్రారంభం

ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

మిర్యాలగూడ మార్చి 1(వాయిస్ టుడే ప్రతినిధి): మిర్యాలగూడలో ప్రముఖ డాక్టర్ అంజిరెడ్డి రివర్ ఆసుపత్రిని శనివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో వైద్యం అందే విధంగా అంజిరెడ్డి రివరు ఆస్పత్రి సేవలందించాలని ఈ సందర్భంగా వారు యాజమాన్యాన్ని కోరారు . మిర్యాలగూడలో మునుపెన్నడూ లేనివిధంగా అధునాతన టెక్నాలజీతో ఆసుపత్రిని అంజిరెడ్డి ప్రారంభించడం చాలా సంతోషదాయకమైన వారు అన్నారు. అంజిరెడ్డి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ విద్య సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా పల్నాడు ప్రాంతంలో మా యొక్క వైద్య సదుపాయాలను అందించడం జరిగిందని అదేవిధంగా వివిధ ప్రాంతాల్లో ఐదు బ్రాంచ్ లను ఏర్పాటు చేసి మిర్యాలగూడలో అతి తక్కువ ఖర్చుతో పేదలకు వైద్యం అందించాలని సదుద్దేశంతో ఇక్కడ బ్రాంచ్ ని ప్రారంభించడం జరిగిందని వివరించారు అదే విధంగా నాణ్యమైన వైద్యంతో పాటు కార్డియాలజీ న్యూరో సర్జరీ గ్యాస్ట్రోఎంటరాలజీ కోక్లోరియన్ ఇంప్లాంట్ లాంటి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి,ఆస్పత్రి వ్యవస్థాపకులు డాక్టర్ అంజిరెడ్డి హెచ్ఆర్ లు శ్రవణ్ సత్య మార్కెటింగ్ మేనేజర్ విజయలతో పాటు ఐఎంఐ డాక్టర్స్ అసోసియేషన్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం కెమిస్ట్రీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

బీ సీ ల గొంతుకైనా తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి దొరల పార్టీ అనిపించుకున్నారు

- సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్

రాహుల్ గాంధీ బాటలో.. కామారెడ్డి డిక్లరేషన్ స్ఫూర్తితో మెజార్టీ బీ సీ ప్రజల గొంతుకై తీన్మార్ మల్లన్న మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడం బీ సి ప్రజలు జీర్ణించు కోని విషయమని ఒక ప్రకటనలో మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ తెలిపారు. తీన్మార్ మల్లన్న బీ సి ప్రజల గొంతుకయిండు కానీ వ్యక్తిగత లాభాపెక్స కై అనరాని మాటలు అన్నా అగ్రవర్ణ పెద్దమన్సులు మాట్లాడితే వారికీ షోకాజ్ నోటిస్ కూడా ఇయ్యాలేని వారు బీ సి లు అంటే ఇంత చులకన భావన అని పురుషోత్తమ రావు ప్రశ్నిచ్చారు. బాల్ ను నాలెకోసి కొడితే ఎంత బలంగా కొడితే అంత బలంగా లేస్తుంది అని తీన్మార్ మల్లన్న అంతే అని ఆయన అన్నారు

తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ను ఖండించిన బీసీ యువజన సంఘం

బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలపై ముందుకొచ్చి తన గళమెత్తి పోరాడుతున్న కారణంగా బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించడాన్ని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కట్టెకోలు దీపేందర్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నను పార్టీ నుండి బహిష్కరించడమంటే అంటే యావత్ బీసీలను పార్టీ నుండి బహిష్కరించడమేనన్నారు. కాంగ్రెస్ పార్టీలో అగ్రకులాలకో న్యాయం బీసీ ఎస్సీ ఎస్టీలకో న్యాయమా అని ప్రశ్నించారు. మొదటినుండి పార్టీ కోసం అహర్నిశలు తన మాన ప్రాణాలను పణంగా పెట్టి ఎన్నో కేసులను సైతం లెక్కచేయకుండా ఆనాటి ప్రభుత్వానికి ఎదురోడ్డి పోరాడి నాటి ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి నిరంతరం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి మల్లన్న ఆని తెలిపారు. అలాంటి వ్యక్తి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతుంటే సహించలేని అగ్రకుల పార్టీ పెద్దలు ఈరోజు పార్టీ నుండి గెంటేయడం దుర్మార్గమైన చర్యన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ మొన్నటి వరకు పార్టీని ప్రభుత్వాన్ని విమర్శించిన అగ్రకుల నాయకులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం మల్లన్న పై చర్యలు తీసుకోవడం అంటే బీసీలపై కాంగ్రెస్ పెద్దలకు ఉన్న సవతి తల్లి ప్రేమ ఏందో తేటతెల్లమైందన్నారు. రానున్న రోజుల్లో యావత్ బీసీ ప్రజానీకం కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

వనపర్తి, వనపర్తి పట్టణం: వనపర్తిలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన బందోబస్తును జోగులాంబ గద్వాల జోన్ డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్ శనివారం పరిశీలించారు. అనంతరం సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. సీఎం పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామన్నారు. అంతకుముందు పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ స్థలం నుంచి బాలుర ఉన్నత పాఠశాల వరకు బందోబస్తును పరిశీలించారు. ప్రజలు అత్యవసర సమయంలో ఎలాంటి ఇబ్బందులున్నా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారమివ్వాలన్నారు. ఆయన వెంట ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి సీఐ కృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మృత్యువుతో పోరాడి ఓడిన సుమంత్‌రెడ్డి

సంగారెడ్డి అర్బన్, వరంగల్: ప్రేమించి పెళ్లి చేసుకున్న యువ వైద్యుడు డా.సుమంత్‌రెడ్డి అదే ప్రేమకు బలయ్యాడు. భార్య ఫ్లోరా మరియా, ఆమె ప్రియుడు కలిసి హత్యకు పన్నిన కుట్రలో తీవ్రంగా గాయపడి 9 రోజులపాటు మృత్యువుతో పోరాడి చివరికి ఓడిపోయారు. గతనెల 20న రాత్రి అతనిపై హత్యాయత్నం జరిగింది. తల వెనుకభాగంలో సుత్తితో బలంగా కొట్టడంతో మెదడు చిట్లి తీవ్ర రక్తస్రావంతో ఘటనా స్థలంలో చివరిసారిగా అమ్మానాన్న, ప్రేమించిన భార్య ఫ్లోరా మరియాను తలుస్తూ రక్తపు మడుగులో విలవిల్లాడారు. అవే అతని చివరి మాటలు. తీవ్ర రక్తస్రావంతో స్పృహ కోల్పోయిన ఆయన్ను తొలుత ఎంజీఎం ఆసుపత్రిలో చేర్చి తర్వాత హైదరాబాద్‌కు తరలించారు. పరిస్థితిలో మార్పు లేకపోవడంతో గతనెల 27 రాత్రి తిరిగి వరంగల్ ఎంజీఎంకు తీసుకొచ్చారు. శనివారం వేకువజామున మృత్యువు గెలిచి, ఆయన ఓడారు.

నిందితులను శిక్షించాలని నిరసన

గాదె సుమంత్‌రెడ్డి మృతదేహాన్ని శనివారం సాయంత్రం సంగారెడ్డికి తరలించారు. తల్లిదండ్రులు అసుంతామేరి, సుధాకర్‌రెడ్డి, బంధువులు కన్నీటిపర్యంతమయ్యారు. వైద్యుడిపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని మృతదేహాన్ని అంత్యక్రియలకు తరలించే క్రమంలో పట్టణ ప్రధాన రహదారిపై బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. ఘటనా స్థలానికి చేరుకున్న పట్టణ సీఐ రమేశ్ ధర్నాను విరమించాలని కోరారు. విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు. అనంతరం కలెక్టరేట్ సమీపంలో అంతక్రియలు నిర్వహించారు.